**విలేఖరులు కావలెను**

ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..

స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com

ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి


# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక

TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :114 నల్గొండ | మంగళవారం 22-07-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ | పేజీలు : 4 వెల : రూ.1/-

## ప్రధాని అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం..!



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలిరోజు గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం, ప్రతిపక్షాలు పలు అంశాలపై పరస్పరం విమర్శలు చేసుకున్నాయి. ఈ సమయంలోనే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన పార్లమెంట్ హౌస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సహా పలువురు మంత్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమాచారం మేరకు పార్లమెంట్ సమావేశాలకు సంబంధించి ఈ సమావేశం నిర్వహించినట్లు సమాచారం. %సభ అజెండా, ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నది. అలాగే, సభలో పలు కీలకమైన బిల్లును ప్రవేశపెట్టి వాటిని ఆమోదింపజేసుకునేందుకు ప్రయత్నం సన్నాహాలు చేస్తుందని భావిస్తున్నారు. భేటీలో పార్లమెంట్ కార్యకలాపాలను సజావుగా జరిగేందుకు పలుమంత్రిత్వశాఖల సమన్వయంపై సైతం చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే, సమావేశం ఎజెండాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. ఇదిలా ఉండగా.. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 23న విదేశీ పర్యటకు బయలుదేరుతారు. ఈ నెల 23 నుంచి 24 వరకు బ్రిటన్ పర్యటనలో ఉంటారు. ఆ తర్వాత 25, 26 తేదీల్లో మాల్దీవులకు వెళ్తారు.

## ముంబై రైలు పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు



ముంబై రైలు పేలుళ్ల ఘటనలో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో శిక్ష పడిన 12 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. వీరిలో ఉరిశిక్ష పడిన ఖైదీలు కూడా ఉండటం గమనార్హం. శిక్ష పడిన ఈ 12 మందిపై అభియోగాలను నిర్ధారించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున వారిని నిర్దోషులుగా తేల్చినట్లు కోర్టు తన తీర్పులో వెల్లడించింది. సరిగ్గా 19 ఏళ్ల క్రితం అంటే 2006 జులై 11న ముంబై పశ్చిమ రైల్వే లైన్‌లోని పలు సబర్బన్ రైళ్లలో వరుసగా బాంబు పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మారణహెూమంలో 190 మంది వరకూ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 800 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం 2015 అక్టోబర్‌లో 12 మంది నిందితులను దోషులుగా తేల్చింది. వీరిలో ఐదుగురికి మరణశిక్ష విధించగా.. మరో ఏడుగురికి జీవతఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పు వెలువరించింది. అందులో ఒకరు 2021లో కరోనా కారణంగా నాగ్‌పూర్ జైల్లో మృతి చెందాడు.

## ప్రతిపక్ష నేతగా పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం నాకు ఇవ్వట్లేదు : రాహుల్ గాంధీ



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఇవాళ ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ తనను మాట్లాడనివ్వట్లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సమావేశాల్లో అధికార పక్షం పక్షపాతంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడటానికి అనుమతి ఇచ్చారని.. తనకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.

%'పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. ప్రతిపక్ష నాయకులకు మాత్రం మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. నేను లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు నాకు ఉంది. కానీ వారు నన్ను మాట్లాడనివ్వట్లేదు. అభిప్రాయాలను తెలియజేసే అవకాశం నాకు ఇవ్వట్లేదు' అని విమర్శించారు.

## గిఫ్ట్ ఏ స్మైల్‌తో పేద విద్యార్థినికి సాయం..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంతో పేద వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం అందింది. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వైద్య విద్యార్థిని సుస్మితకు ఆర్థిక సాయం అందించేందుకు వైద్య దంపతులు డాక్టర్ చంద్రశేఖర్-ప్రణయవాణి ముందుకొచ్చారు. %తన చదువు కోసం ఆర్థిక సాయం అందజేయాలని జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని సుస్మిత ఇటీవల కేటీఆర్‌ను ట్విట్టర్(ఎక్స్) వేదికగా సాయం కోరారు. దీనికి స్పందించిన కేటీఆర్.. సుస్మితకు సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో కేటీఆర్ పిలుపునిచ్చిన గిఫ్ట్ ఏ స్మైల్ స్ఫూర్తితో ముందుకొచ్చిన వైద్య దంపతులు డాక్టర్ చంద్రశేఖర్-ప్రణయవాణి ఆర్థిక సాయం చేశారు. ఈ సాయం పట్ల కుటుంబసభ్యులతో కలిసి వైద్య విద్యార్థిని సుస్మిత కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థినికి సాయం అందించిన వైద్య దంపతులను కేటీఆర్ అభినందించారు.

## కళాశాల క్యాంపస్‌పై కూలిన ఎయిర్‌ఫోర్స్ విమానం..
## 19 మంది దుర్మరణం..! మృతుల్లో విద్యార్థులు, టీచర్లు..!



బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-7 విమానం సోమవారం కళాశాల క్యాంపస్‌లో కూలిపోయింది. విమానం కళాశాల భవనంపై కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది ప్రాణాలు కోల్పోగా.. 160 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో మైల్‌స్టోన్ కళాశాలలో విద్యార్థులు ఉన్నారు. విమానం కూలిన తర్వాత కళాశాలలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆ తర్వాత సంఘటనా స్థలానికి అగ్నిమాపక, రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. నేషనల్ బర్న్ ఇన్‌స్టిట్యూట్ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ సైదుర్ రెహమాన్ మాట్లాడుతూ, మైల్‌స్టోన్ కళాశాల క్యాంపస్‌లో వైమానిక దళ విమానం కూలిపోయిందని చెప్పారు.

## రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా:హరీశ్‌రావు ఫైర్



గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా, నారాయణ్ ఖేడ్, నాగల్ గిద్ద మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామం గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్.. ఇలా 48 గంటల్లో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనాలు అని విమర్శించారు. %ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజురోజుకీ దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. వరుసగా ఫుడ్ పాయిజన్లు జరిగి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే మనస్సు కరగడం లేదా అని నిలదీశారు. కేసీఆర్ గురుతులు చెరిపేయాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుండటం చారిత్రక నేరమని విమర్శించారు. సంకుచిత మనస్తత్వంతో దళిత, గిరిజన, బడుగు, మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకునే గురుకులాల ఖ్యాతికి గ్రహణం పట్టిస్తుండటం దుర్మార్గమని అన్నారు. స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, మీ మానిటరింగ్ ఏమైంది? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండి మీరు చేస్తున్నదేమిటి? అని ప్రశ్నించారు.ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప, రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా? అని హరీశ్ రావు మండిపడ్డారు. 20నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్ లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అధఃపాతాళానికి దిగజార్చాడని విమర్శించారు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే మీ రాతి గుండె కరుగుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## పాతకక్షలతో యువకుడి దారుణ హత్య



మెహదీపట్నం, జులై 21 : ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటు చేసుకున్నది. పాతకక్షల నేపథ్యంలో ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్‌నగర్‌లోని మొహమ్మద్ ఖబులా అలియాస్ అడ్డుఖాన్ (27) అనే యువకుడు సోఫాలు తయారు చేస్తుంటాడు. అతనికి గత కొద్దిరోజులుగా సమీర్, వసీం అనే వ్యక్తులతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గత రాత్రి కిషన్‌రావు నగర్‌లోని రాహత్ హెూటల్‌కు సమీపంలోని అడ్డుఖాన్ తన స్నేహితుడితో కలిసి మద్యం తాగుతున్నాడు. %అదే సమయంలో సమీర్, వసీం మరికొందరు యువకులతో వచ్చి అతనిపై దాడి చేశారు. పెద్ద బండరాయితో తలపై కొట్టి చంపి అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. కేసు నమోదు చేసి అన్నికోణాల్లో విచారిస్తున్నట్లు ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్ కుమార్ తెలిపారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వివరించారు.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కన్నుమూత



కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. కమ్యూనిస్ట్ కురువృద్ధిగా పేరొందిన ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. సీపీఐ (ఎం) వెటరన్ నాయకుడైన అచ్చుతానందన్ గుండె సంబంధిత సమస్యలతో101 ఏళ్ల వయసులో ఈ లోకాన్ని విడిచి వెశారు. జూన్ 23న గుండె నొప్పితో ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ మరణించారు. అచ్యుతానందన్ 1923 అక్టోబర్20న కేరళలో జన్మించారు. చిన్నప్పటి నుంచే కమ్యూనిస్ట్ భావాలతో ఉన్న ఆయన రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. మూడు సార్లు విపక్ష నేతగా ఉన్నారు. 2006 -11 మధ్య ముఖ్యమంత్రిగా సేవలందించారు. సీపీఎం వ్యవస్థాపక సభ్యుల్లో అచ్యుతానందన్ ఒకరు.

## మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆర్థిక సాయం



మెదక్ రూరల్, జూలై 21 : హావేలి ఘనపూర్ మండలంలోని స్కూల్ తండాలో మూడవత్ బాన్సీ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం బీఆర్ఎస్ మండల నాయకులు పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె బాన్సీ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని స్కూల్ తాండ మాజీ సర్పంచ్ యశోద రంజా, మాజీ ఎంపీటీసీ మంగ్య నాయక్ సోమవారం బాన్సీ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితో పాటు ఔరంగాబాద్ తండా మాజీ సర్పంచ్ లడికి ఫూల్ సింగ్, గ్రామ అధ్యక్షుడు పాండు, నాయకులు బాధ్య నాయక్, గొప్య నాయక్, రంజిత్ ఉన్నారు.

## తెలంగాణలో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు..

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య-వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, యానం మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవరణం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. అలాగే, తూర్పు-పశ్చిమ ద్రోణి దక్షిణ కర్నాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది.

%ఈ క్రమంలో సోమవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.ఇక ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. బుధవారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గురు, శుక్రవారాల్లో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో బలమైన ఈదురుగాలతో కూడిన భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, నల్గొండలో మోస్తరు నుంచి భారీ వర్షాపాతం నమోదైంది. అత్యధికంగా నల్గొండ జిల్లా ఉరుమడ్లలో 7.5, నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట 7.8, అమ్రాబాద్ 7, కుమ్మెర 6.8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని వాతావరణశాఖ వివరించింది.

## ఒక్క నిర్ణయం.. ఎంతోమంది హృదయాలు గెలిచిన రేవంత్



హైదరాబాద్,రాజకీయ నాయకుల నిర్ణయాలు కొన్ని కొన్ని సందర్భాల్లో ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంటాయి. మంచి నడవడిక సాగించేలాగా అడుగులు వేయిస్తుంటాయి.. సమాజాన్ని సరికొత్త దిశగా సాగేలా చేస్తుంటాయి. అలాంటి నిర్ణయమే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ తీసుకున్నారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణలో ఒక గేమ్ చేంజర్ మాదిరిగా మారింది. ఇంతకీ ఆయన ఏ నిర్ణయం తీసుకున్నారు? దానివల్ల ఎవరి జీవితాలు ప్రభావితమవుతున్నాయి అంటే?ప్రతి సోమవారం తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమానికి ఆయా జిల్లాల ప్రజల వస్తుంటారు. తమ సమస్యలను జిల్లా అధికారులకు చెప్పుకుంటారు. ఇందులో ఎక్కువగా తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులే ఎక్కువగా ఉంటుంది. ఆ వృద్ధ తల్లిదండ్రులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పిల్లలు కనీసం చూడను కూడా చూడడం లేదు. పైగా వారిని వృద్ధాశ్రమాలలో వేస్తున్నారు. ఇలా చేస్తున్న వారిలో ఎక్కువ శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. తమను ఇంత స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులను ఆ ప్రభుత్వ ఉద్యోగులైన పిల్లలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా చరామంకంలో ఉన్న వారిని వదిలించుకుంటున్నారు. కనీసం పట్టెడు అన్నం

## సంపాదకీయం

**మంగళవారం 22-07-2025**

# లెక్కలోకి రాని రెక్కల కష్టం

అమ్మాయిగా పుడితే... ఇంటి పనుల్లో అమ్మకు సాయం చేయాల్సిందే. అమ్మాయికి శ్రీమతి హోదా వస్తే... బండెడు బరువు బాధ్యతలను మోయాల్సిందే. ఉద్యోగి హోదాలో ఉన్నా, గృహిణి అవతారమెత్తినా... ఇంటి పనులన్నీ నెత్తిన వేసుకోవాల్సిందే. ఇంతా చేసినా, ఇదంతా చెల్లింపులు లేని శ్రమే. గుర్తింపు దక్కని కష్టమే. ఎందుకీ అసమానత? 'ఆమె' రెక్కల కష్టం లెక్కలోకి రాదా?మహిళల శ్రమ చెల్లింపులేని సేవగానే మిగిలిపోతోంది. ఈ విషయం కేంద్ర గణాంక, కార్యక్రమ అమలు శాఖ నిర్వహించిన తాజా 'టైమ్ యూజ్' సర్వేలో మరోసారి స్పష్టమైంది. ఈ అధ్యయనంలో దాదాపు లక్షా నలభై వేల ఇళ్లను పరిగణనలోకి తీసుకోగా చెల్లింపులేని సేవలు, పనుల్లో ఆడవారిదే అగ్రస్థానమని వెల్లడైంది. వంటపని, పిల్లల పెంపకం, పెద్దల సంరక్షణ, క్లీనింగ్ వంటివన్నీ మహిళల పనులే. నిరుడు వారు ప్రతిరోజూ దాదాపు అయిదు గంటలు ఇంటి పనిలో గడిపితే, పురుషులు అందుకు కేటాయించిన సమయం కేవలం 88 నిమిషాలేనని తేలింది. వేతనం లేని ఇంటి పనుల్లో 15-59 ఏళ్ల వయసు మహిళల వాటా ఎక్కువగా ఉంటోంది. పట్టణ మహిళలతో పోలిస్తే, గ్రామీణ ప్రాంత ఆడవారు ఇంటి పనులకు కేటాయించాల్సి వస్తున్న సమయం ఇంకా అధికం. నీళ్లు తేవడం, కట్టెలు సేకరించడం వంటివి వాళ్లకు అదనపు పనులు. ఇదంతా లెక్కకు అందని కష్టంగానే మిగిలిపోతుండటం విచారకరం!శ్రమ విలువెంత?నిరుడు శ్రామికశక్తిలో స్త్రీల వాటా 41.7శాతానికి చేరినప్పటికీ, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కే సమయం మాత్రం ఆరు నిమిషాలే పెరిగినట్లు తెలుస్తోంది. 2023నాటి ఎస్‌బీఐ-ఎకోర్యాప్ నివేదిక ప్రకారం, చెల్లింపులు లేని మొత్తం శ్రమ విలువ సుమారు రూ.22.7లక్షల కోట్లు. ఇందులో గ్రామీణ ప్రాంతాల వాటా రూ.14.7లక్షల కోట్లు కాగా, పట్టణాలది ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు. ఇది దేశ జీడీపీలో దాదాపు 7.5శాతమని ఆ నివేదిక విశ్లేషించింది. వాస్తవంలో ఈ మొత్తం ఇంకా ఎక్కువగానే ఉండొచ్చన్నది ఇతర సర్వేల అంచనా. మొత్తమ్మీద మహిళల శ్రమకు సరైన 'లెక్క' లేదన్నది నిజం. మహిళలు కుటుంబం కోసం కేటాయించే సమయంలో పురుషులు ఉద్యోగాలు, ఉపాధికి సంబంధించిన పనులు చేస్తున్నారు. ప్రతిఫలంగా ఆదాయాన్నీ పొందుతున్నారు. దాంతో చాలా కుటుంబాల్లో వారి మాటే చెల్లుతోంది. లింగ వివక్ష బలంగా ఉండటం వల్లే గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్ ప్రకారం- 148 దేశాల్లో ఇండియా 131వ స్థానానికి పరిమితమైంది. ఇది లింగ సమానత్వంలో మనమెంత వెనకున్నామనేది సూచిస్తోంది. ఈ అంతరాన్ని గణనీయంగా తగ్గించినప్పుడే ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని మెకిన్సీ నివేదిక చెబుతోంది. అప్పుడు జీడీపీలో స్త్రీల వాటా ఏకంగా 30శాతానికి పెరిగే అవకాశం ఉంటుందని అంచనా.

### లోపం ఎక్కడుంది?

ఇంటిపనీ వంటపనే కాదుబీ పిల్లలు, పెద్దల సంరక్షణతో పాటు సామాజిక కట్టుబాట్లు, పని ప్రదేశాల్లో సరైన సదుపాయాలు లేకపోవడం, చేస్తున్న పనికి సరైన వేతనం లేకపోవడం వంటి ఎన్నో కారణాలతో మహిళలు నాలుగ్గోడలకే పరిమితం అవుతున్నారు. పైగా ఇంటిపని ఒత్తిడి వల్ల స్త్రీలు మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలనూ ఎదుర్కొంటున్నారు. వాటిని విస్మరించడం వల్ల దీర్ఘకాలంలో తీవ్రమైన కుంగుబాటుకు లోనవుతున్నారని అనేక సర్వేలు చెబుతున్నాయి. మరోవైపు, తమకు తెలియకుండానే పితృస్వామ్య వ్యవస్థకు మహిళలే సమర్థకులు అవుతున్నారన్న విమర్శలున్నాయి. సాంకేతికంగా ఎంత ముందడుగు వేస్తున్నా, వీళ్ల ఆలోచన తీరులో మార్పు రాకపోవడమే సమస్యగా మారుతోంది. కొడుకు, కోడలు ఇద్దరూ ఉద్యోగాలు చేయాలి. ఇంటిపని మాత్రం కొడుకు చేయకూడదు. అదంతా కోడలి బాధ్యతే అని భావించే మహిళల సంఖ్య ఇప్పటికీ తక్కువేమీ కాదు. చాలామంది అత్తలు ఒకప్పుడు అలాంటి పరిస్థితిని దాటేసి వచ్చినా, కోడలి విషయానికి వచ్చేసరికి వారి వైఖరిలో మార్పు ఉండటం లేదు. పిల్లల సంరక్షణకు ఇంట్లో ఎవరూ లేకపోతే ముందుగా ఉద్యోగం మానేయాల్సింది మహిళలే. అలా చదువుకున్న అమ్మాయిల్లో ఎంతోమంది ఇళ్లలోనే ఉండిపోవాల్సి వస్తోంది.

### ఆలోచనల్లో మార్పు రావాలి

పురుషులతో పోలిస్తే మహిళల్లో మల్టీటాస్కింగ్ నైపుణ్యం అధికం. వారు ఏకకాలంలో ఎన్నో పనులను సమర్థంగా చక్కబెట్టగలరు. అలాంటి సామర్థ్యాలు ఎన్ని ఉన్నా, మహిళలు ఎక్కువ సమయం వంటింటికే కేటాయించాల్సి రావడంతో ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కాలేకపోతున్నారు. ఫలితంగా దేశ జనాభాలో 48శాతంగా ఉన్నప్పటికీ, జీడీపీలో మహిళల వాటా 18శాతానికే పరిమితమవుతోంది. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది చాలా తక్కువ. ఆర్థిక ప్రస్థానంలో మహిళలకూ సమాన అవకాశాలు కల్పిస్తే, మన జీడీపీ భారీగా పెరుగుతుందని ఎప్పటినుంచో అధ్యయనాలు మొత్తుకుంటున్నాయి. ఇదంతా సుసాధ్యం కావాలంటే- ముందు మహిళల ఆలోచనా విధానంలో మార్పు రావాలి. వంటపని త్వరగా పూర్తయ్యేలా చూసుకుంటూ సమయాన్ని ఆదా చేసుకోవాలి. ఎందుకంటే, నేటికీ సగటు భారతీయ మహిళ వారానికి 13.5 గంటలకు పైగా వంటగదిలోనే గడుపుతోంది. అంతర్జాతీయ సగటు ఆరు గంటలకన్నా ఇది రెట్టింపు సమయం. కాబట్టి, ఇంటి పనుల్ని మరింత సమర్థంగా చక్కబెట్టడంపై దృష్టి పెట్టాలి. మరీ ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య పని విభజన జరగాలి. ఉన్నతస్థాయి హోదాల్లో ఉండే మహిళలు ఇలాంటి మెరుగైన పద్ధతులను ఆచరించడం వల్లే వారి కెరియర్‌లో ఎదుగుదల సాధ్యమైందన్న సంగతిని గుర్తించాలి. ఈ విషయంలో మగవాళ్లూ తమ వంతుగా సహకరించాలి. పిల్లల సంరక్షణలో, ఇంటి పనుల్లో పురుషులు సాయం చేస్తే మహిళలు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతారు. అది కుటుంబానికీ ఉపయుక్తమే. సమయాన్ని సరైన రీతిలో వినియోగించుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికీ తోడ్పడవచ్చు.

# అంతుపట్టని రాజగోపాల్ స్ట్రాటజీ.. ఏడాదిన్నర అయినా దక్కని మంత్రి పదవి




హైదరాబాద్,తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు అంటి ముట్టినట్లుగా ఉంటున్నారా..? మంత్రి పదవిపై అధిష్టానం మాట తప్పిందని ఆగ్రహంగా ఉన్నారా..? పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే పాల్గొన్న మీటింగ్ కు రాజగోపాల్ రెడ్డి దుమ్మా కొట్టడానికి కారణం అదేనా? సీఎం, మంత్రులు పాల్గొంటున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం రాజగోపాల్‌రెడ్డి దూరంగా ఉండటానికి అధిష్టానంపై ఆగ్రహమే కారణమా? అసలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లెక్కలేంటి?

### ఏడాదిన్నర అయినా రాజగోపాల్ రెడ్డికి దక్కని మంత్రి పదవి

తెలంగాణ కాంగ్రెస్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలు ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉమ్మడి జిల్లాలో హేమాహేమీలైన జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆర్ దామోదర్ రెడ్డిలు రాష్ట్ర కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి జిల్లా నుండి రేవంత్ సర్కార్ లో కీలక మంత్రులుగా ఉత్తమ్, కోమటిరెడ్డిలు ఉన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2023లో తిరిగి పార్టీలో చేరే సమయంలో హైకమాండ్ మంత్రి పదవి ఆఫర్ ఇచ్చిందట. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంగా మంత్రి పదవి కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రెండో విడత విస్తరణలో క్యాబినెట్ బెర్త్ దక్కకపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు.

### అధిష్టానం, పార్టీ పెద్దలపై గుర్రుగా ఉన్న రాజగోపాల్

మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పెట్టుకున్న ఆశలు ఆడియాశలయ్యాయి. దీంతో తనకు ఇచ్చిన మాట తప్పుతున్నారంటూ పార్టీ అధిష్టానంతో పాటు ప్రభుత్వ పెద్దల తీరుపై ఆయన గుర్రుగా ఉన్నారట. దీంతో పార్టీ కార్యక్రమాలతో పాటు సీఎం, మంత్రులు పాల్గొంటున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం రాజ గోపాల్‌రెడ్డి దూరంగా ఉంటున్నారట. తాజాగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సభకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలందరూ హాజరు కాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం దుమ్మా కొట్టారు.

### ఖర్గే వచ్చినప్పుడు కన్నెత్తి చూడని రాజగోపాల్ రెడ్డి

ఈ నెల 2వ నల్లగొండలో ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. దానికి తొలిసారిగా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వచ్చినా రాజగోపాల్ హాజరు కాలేదు. గత నెలలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే హైదరాబాద్‌కు వచ్చినా రాజగోపాల్ రెడ్డి అటు వైపు కూడా కన్నెత్తి చూడకపోవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఉమ్మడి జిల్లాలో సీఎం పర్యటించినప్పుడు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలంతా హాజరవు తుంటారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న హుజూర్ నగర్, ఆలేరు, తిరుమలగిరి బహిరంగ సభలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం దూరంగా ఉన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలో జరిగే కీలక ప్రభుత్వ కార్యక్రమాలను కూడా ఆయన పట్టించు కోవడం లేదట.

### మునుగోడుకి ఒక్క మంత్రిని కూడా ఆహ్వానించని ఎమ్మెల్యే

స్వతంత్రంగా ముక్కుసూటిగా వ్యవహరించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేనే రాజు నేనే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారట. 18 నెలల ప్రభుత్వ కాలంలో ఇప్పటివరకు తన మునుగోడు నియోజకవర్గానికి ఒక్క మంత్రిని కూడా ఆయన ఆహ్వానించలేదట. జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఎంట్రీ పాస్ ఇవ్వలేదట. జిల్లా మంత్రులే కాదు మిగిలిన మంత్రులు ఎవరు కూడా మునుగోడు వైపు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదట. పార్టీ కార్యక్రమాలకు అంటీ ముట్టనట్లుగా ఉంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నియోజక వర్గానికే పరిమిత అవుతున్నారట. సమస్యలపై దృష్టి సారిస్తూ సంబంధిత విభాగాల అధికారులతో మాత్రం రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహిస్తున్నారట.

### స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేచి చూస్తారా?

ఆ క్రమంలో అసలు రాజగోపాల్‌రెడ్డి వ్యూహమేంటి..? ఆయన లెక్కలేంటి అన్న దానిపై రాష్ట్ర పార్టీలో పెద్ద చర్చే జరుగుతోందట. అయితే స్థానిక సంస్థల ఎన్నికల వరకు నియోజక వర్గాన్ని అంటిపెట్టుకుని ఉండి తన పనేదో తాను చేసుకుంటూ వెళ్లాలని రాజగోపాల్‌రెడ్డి భావిస్తున్నారట. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు సైలెంట్‌గా పార్టీ అధిష్టానానికి కూడా తగినంత సమయం ఇచ్చినట్లు అవుతుందని ఆయన భావిస్తున్నారట. అప్పటికీ మంత్రి పదవిపై పార్టీ ఎటూ తేల్చకపోతే తనకు మంత్రి పదవి దక్కకుండా అడ్డుపడుతున్న ప్రభుత్వ లేదా పార్టీ పెద్దలపై పోరాటం చేయడమా? లేదా ప్రత్యామ్నాయం చూసుకోవడమా? అన్నది తేల్చుకోవాలనే నిర్ణయానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వచ్చారంట.

# వీడని గండికోట రహస్యం... హంతకుల కోసం సెర్చింగ్..

కడప :కడప జిల్లా గండికోట లో ఇంటర్ విద్యార్థి వైష్ణవి హత్య కేసు పీట ముడి వీడలేదు. ప్రేమికుడే చంపేశాడని బంధువులు ఆక్రోసిస్తుంటే, హంతకుడు అతడు కాదని తొందరపడిన పోలీసులు ముందే నిర్ధారించారు. ప్రేమికుడి పాత్ర లేదని పోలీసు ఉన్నతాధికారి స్పష్టం చేశారు. ఇక మృతురాలు వైష్ణవి పెదనాన్న కొడుకు సురేంద్ర వైపే అన్ని వేళ్లు చూపిస్తూ అతడి అనుమానిస్తుంటే ఐతే, వైష్ణవి అన్న సురేంద్ర మాత్రం నా సొంత చెల్లెలు ప్రేమ పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. నేను ఏమి అనలేదు. మా బాబాయ్ కూతురు చనిపోయిన బాధలో మేముంటే ఈ నిందలతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ విచారణకైనా సిద్ధం. పోలీసుల దర్యాప్తునకు సహకరిస్తా .. సీసీ ఫుటేజీ చూడండి. కాల్ డేటా చెక్ చేయండని అన్న సురేంద్ర చెబుతున్నాడు. ఇంతకీ ఇంటర్ వైష్ణవిని హతమార్చిన అదృశ్య శక్తి ఎవరు? మూడో హస్తం ఉంటే.. ఈ థర్డ్ పార్టీని రంగంలోకి దించిందెవరు? ఇటు ప్రేమికుడు, అటు వైష్టవి బంధువుల కథనాల్లో నిజం ఎంత? అసలు ఈ నెల 14న గండికోటలో ఏమి జరిగింది? ఇత్యాధి ప్రశ్నలతో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

### చిన్నానాటి ప్రేమతోనే..


కడప జిల్లా ఎర్రగుంట మండలం హనుమ గుత్తి గ్రామానికి చెందిన వైష్ణవి, లోకేష్ మధ్య ఐదేళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోంది. లోకేష్ పదవ తరగతి తప్పాడు. వైష్ణవి పాస్ కావటం.. ఊళ్లో లోకేష్ ఒక జులాయి అనే ముద్ర కారణంగా%ొ% అతడిని కలవొద్దని కుటుంబం మందలించినా, అదిరించినా, బెదిరించినా వైష్ణవి ఎక్కడ తగ్గలేదు. ఏమీ చేయలేని స్థితిలో.. కనీసం వీరిద్దరినీ దూరం చేయాలని తమ కుటుంబాన్ని ప్రొద్దుటూరుకు మార్చారు. వైష్ణవిని గీతం జూనియర్ కాలేజీలో చేర్చారు. ప్రస్తుతం ఆమె సెకండ్ ఇంటర్ చదువుతోంది.

### ఆరోజు కాలేజీకి వెళ్లిన వైష్ణవి

జులై 14న (సోమవారం) ఉదయం 8 గంటలకు వైష్ణవి కాలేజీకి వెళ్లింది. వైష్ణవి కాలేజీకి రాలేదని ఉదయం తొమ్మిది గంటలకు యాజమాన్యం ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఉదయం 8 గంటలకే తమ కుమార్తె కాలేజీకి వచ్చిందని కుటుంబ సభ్యులు కాలేజీ వద్దకు వచ్చి విచారించారు. ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులు గండికోటకు వెళ్లి వెతికారు. సాయంత్రం వరకు ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదు . సాయంత్రం గండికోట పై భాగంలో వైష్ణవి కాలేజీ బ్యాగు , చున్నీ కనిపించాయి. గండికోట పరిసర ప్రాంతాల్లో వెతికిన విద్యార్థిని జాడ లభించలేదు. లోకేష్ తీసుకు వెళ్లాడని వైష్టవి కుటుంబ సభ్యులు అనుమానించారు. ఈ స్థితిలో పోలీసులు లోకేష్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. మంగళవారం మళ్లీ ఆమె కోసం పోలీసులు గండికోటలో వెతికారు. ధాన్యాగారం పక్కన ముళ్ల పొదల్లో వివస్త్ర స్థితిలో యువతి మృతదేహం కనిపించింది. ఆమె వైష్ణవి అని బంధువులు గుర్తించారు. ఈ సమాచారంతో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ చేరుకున్నాయి. కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ హుటాహుటిన గండికోటకు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు ముమ్మరం చేశారు.

### సీసీ ఫుటేజీలో తొలి ఆధారం

ఆధారాల సేకరణలో పోలీసు బృందాలు బిజీబిజీ కాగ. ప్రాథమిక సమాచారం మేరకు, ఉదయం 8.00 గంటలక కాలేజీ వెళ్తున్నట్టు చెప్పిన వైష్ణవి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ప్రొద్దుటూరులోనే ఉదయం 8:30 గంటల సమయంలో ఎర్రగుంట్ల మండలం హనుమనగుత్తి గ్రామానికి చెందిన లోకేష్ బైక్ పై వైష్ణవి ఎక్కింది. . సోమవారం ఉదయంఉదయం 8. 38 గంటలులోకేష్ తో కలిసి వైష్ణవి బైక్ లో వెళుతున్న దృశ్యం గండికోటకు రెండు కిలోమీటర్లకు ముందే ఉన్న చెక్ పోస్ట్ లోని సీసీ టీవీలో రికార్డు అయింది. ఉదయం 10. 37 గంటలకు లోకేష్ ఒక్కడే బైక్లో తిరిగి రావడం సీసీటీవీ లో నమోదైంది. ఈ దృశ్యాలు సీసీ ఫుటేజీలో రికార్డు అయ్యాయి. మృతదేహం లభించిన క్రైమ్ సీన్ పరిశీలించిన పోలీసులు వైష్ణవి మరణం అనుమానస్పద మృతి కాదని, మర్డరేనని ఓ నిర్ధారణకు వచ్చారు. ఈ హత్యలో పాల్గొంది ఒక్కరేనా.. మరి కొందరు ఉన్నారా? వైష్ణవిపై సామూహిక లైంగిక దాడి జరిగిందా? అనే కోణంలో విచారణ



జరిపారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదికతో పోలీసులు అవాక్కయ్యారు. అనుమానితుడు లోకేష్ మాత్రం తాను వైష్ణవిని ప్రాణంతో సమానంగా ప్రేమించానని, తాను హత్య చేయలేదని, తాము గండికోటలో మాట్లాడుతుండగా వైష్ణవి బంధువులు ఫోన్ చేశారని, అక్కడే ఉండు వస్తున్నాం, చంపేస్తాం, అని బెదిరించగా.. తాను బైక్ పై పారిపోయానని పోలీసులకు చెప్పాడని ఓ కథనం వినిపిస్తే.. కాదు లోకేష్ బంధువులకు వైష్ణవి అన్న ఫోన్ చేయగా.. లోకేష్ కుటుంబ సభ్యులే అతడిని అలెర్ట్ చేశారని, మా వాళ్లు వస్తే నిన్ను చంపేస్తారు, వెళ్లిపో అని వైష్ణవి పంపించిందని మరో కథనం వినిపిస్తోంది. అంటే.. ఈ జంటను పట్టు కోవటానికి వైష్ణవి కుటుంబ సభ్యులు గండికోటకు చేరుకున్నారని తెలుస్తోంది.

### ఇక ట్విస్టులు మీద ట్విస్టులు

ఇక వైష్ణవి పోస్టుమార్టం రిపోర్టు పోలీసులను నివ్వెర పర్చింది. ఆమెపై అత్యాచారం జరగలేదని ప్రాథమిక సమాచారం అందింది. కర్నూలు డీఐజీ ఇదే విషయాన్ని వెల్లడించారు. ఆమె మధ్యాహ్నం 12.00 గంటల వరకూ బతికే ఉందని వైద్యులు నిర్ధారించారు. సాయంత్రం 7.00 గంటల లోపు మృతి చెందినట్టు వైద్యులు అనుమానించారు. ఇక ఆమె చాతిపై బలమైన దెబ్బ తగిలిందని, ముక్కు పగిలిపోయిందని, అరికాలిపై గాయం ఉందని, కుడి చెవి పోగు లేదని.. అంటే ఆమెపై తీవ్రమైన దాడి జరిగిందని ప్రాథమికంగా వైద్యులు సమాచారం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఇక్కడే అసలు ట్విస్టు వెలుగు చూసింది. లోకేష్, వైష్ణవి రెండు గంటల పాటు ఓ హోటల్ లో ఉన్నారు. ఫోన్ వచ్చిన తరువాత లోకేష్ 10.30 గంటలకే లాడ్జీ నుంచి బయటకు వెళ్లాడు. అంటే.. వీరిద్దరూ మాట్లాడుకున్నారే గానీ శారీరకంగా కలవలేదు. అదే జరిగి ఉంటే అమెపై అత్యాచారం జరిగినట్టు వైద్యులు నివేదించటం ఖాయం. పైగా ఆమె మృతదేహం లభించిన తీరులో.. వివస్త్ర స్థితిలో ఆమె మృతదేహం లభించింది. కాబట్టి లైంగిక దాడి జరిగనట్టు అనుమానం తప్పనిసరి. ఇక లోకేష్ అత్యాచారం చేసి చంపేసినట్టు సీన్ క్రియేట్ చేశారు. అత్యాచారం జరిగినట్టు తేలితే.. సెమెన్ పరీక్షలతో లోకేష్ ప్రధాన నిందితుడయ్యేవాడు. కానీ ఇక్కడ హంతకుల ప్లాన్ తిరగబడింది.

### ఇంతకీ హంతకులెవరు?

లవర్ లోకేష్ కాదు, వైష్ణవి బంధువులు కాదు. మరి ఆమెను హతమార్చిన కిరాతకులెవ్వరు? ఆమె దుస్తువులను తీశారు. అత్యాచారం చేయలేదు. ఒకవేళ వాళ్ల దాడిలో చనిపోతే.. వదిలేసి వెళ్లిపోయారా? ఇక ఆ శవాన్ని పొదల్లోకి తీసుకువెళ్లిన హంతకులు కనీసం వేలి ముద్రలు దొరక్కుండా ఎలా తప్పించుకున్నారు. ఆ పొదల్లోకి శవాన్ని తీసుకువెళ్తుంటే.. పొదల బయట కనీసం పాద ముద్రలు కూడా దొరక్కుండా ఏం ప్లాన్ చేశారు? అంటే.. ఈ మర్డర్ చేసింది కిరాయి హంతకులేనా? ఏమో కావొచ్చు. ప్రొఫెషనల్ కిల్లర్స్ మాత్రమే నేరాల ఆధారాలను తప్పించగలరు. ఇదే నిజమైతే.. సుఫారీ ఎవ్వరు ఇచ్చారు. నిజంగా గండికోటలో సీనియర్ కిల్లర్స్ ఉన్నారా? లేక సన్నిహితులే సాక్ష్యాలు లేని పక్కా ప్లాన్ రచించారా? ఇక బంధువులు, లోకేష్ ఫోన్ కాల్ డేటా మాత్రమే ఈ కేసు చిక్కుముడిని విప్పుతుందా? ఇవీ ప్రస్తుతం వైష్ణవి మర్డర్ కేసులో సమాధానాలు దొరని ప్రశ్నలు.

# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

నాగార్జునసాగర్,తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థ్యం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్‌ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్ల నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు దారుణం

అమరావతి,మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రోజాకు సంఘీభావం తెలుపుతూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. మాజీ మంత్రి ఆర్‌కె రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని.. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, నా సోదరి రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన ఆర్‌కె రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాధృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్‌కె రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది. టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు-, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగన్ పేర్కొన్నారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

హైదరాబాద్,10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అజ్ఞానరహితంగా మాట్లాడితే సహించం

రాజమండ్రి, వైకాపా అధినేత జగన్ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని.. లేకపోతే తాము తగిన సమాధానం చెబుతామని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు హెచ్చరించారు. ఏపీలో తాము మళ్లీ అధికారంలోకి వస్తాం.. అధికారుల అంతం చూస్తామంటూ జగన్ అజ్ఞానరహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను జగన్ ఏమీ చేయలేరని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైలుకి వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవా(శనివారం) రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులకు ఆరోగ్యాలు పాడైపోయాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ. 420కి నెయ్యి కొని తిరుపతిలో లడ్డూ తయారు చేశారని సోము వీర్రాజు ఆరోపించారు. అధికారంలోకి జగన్ మళ్లీ వస్తే నెయ్యి రూ. 320కి కొంటారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలోని వైఫల్యాలనే తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు జైలుకి వెళ్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వైసీపీ పరిపాలన లోని లోపాలు ఆ పార్టీ నేతలకి అర్థం కావటం లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేయించారో.. ఒకసారి రికార్డులు వెనక్కి తీయిస్తే వారు చేసిన అరాచకాలు బయటపడుతాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూటమి ప్రభుత్వాన్ని బెదిరిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్మరని.. మళ్లీ మీరు అధికారంలోకి రావడం కళే అని విమర్శించారు సోము వీర్రాజు. 2029లో కూడా మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుందని సోము వీర్రాజు జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గోయ్యి కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో రమ్మీలు ఆడించారని ఆరోపించారు. గతంలో తనను గుడివాడ కూడా వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. తనకు రామతీర్థం నుంచి కపిలం తీర్థం వెళ్లటానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అప్పులు చేయటం జగన్‌కే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రోజూ ఢిల్లిలో ఎందుకు ఉండేవారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్న గౌరవమే తెలంగాణపైనా ఉందని స్పష్టం చేశారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

న్యూఢిల్లీ, ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు- వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాల్రలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

# టీడీపీ నుంచి ఎవరు?

అమరావతి,వర్షాకాల సమావేశాల తర్వాత కేంద్ర మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. నాగబాబుకు కేంద్రమంత్రి పదవి ఇవ్వాలనుకుంటే..ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లోపు రాజ్యసభకు పంపాల్సి ఉంటుంది.మెగా బ్రదర్..జనసేన ఎమ్మెల్సీ నాగబాబు అమాత్య యోగంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు..అంతా అనుకున్నట్లు జరిగితే ఇప్పటికే నాగబాబు రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండాల్సింది. అయితే ఉన్న ఒకే ఒక బెర్త్ కోసం మార్పులు చేయడం ఎందుకని..క్యాబినెట్ మార్పులు, చేర్పులు ఉంటాయని..అప్పుడు నాగబాబును తీసుకుంటారని ఎప్పటికప్పుడు కొత్త కొత్త న్యూస్ బయటికొస్తోంది. దాంతో నాగబాబుకు అమాత్య యోగం దక్కడం ఆలస్యమవుతోంది.లేటెస్ట్ న్యూస్ ప్రకారం నాగబాబును కేంద్రమంత్రివర్గంలోకి తీసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో సెంట్రల్ క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్ చేస్తారని అంటున్నారు. విస్తరణలో ఏపీకి ఇంకో రెండు బెర్తులు దక్కే అవకాశం ఉందట. అందులో ఒకటి జనసేనకు ఫిక్స్ చేయగా..నాగబాబు ఆ కోటాలో కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరో బెర్త్ టీడీపీకి ఇస్తారని చెబుతున్నారు. రాయలసీమకు చెందిన టీడీపీ ఎంపీలైనా ఓ ఎస్సీ, మరో బీసీ నేతల్లో ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ పక్కా అని తెలుగు తమ్ముళ్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ టూర్‌లో ఈ అంశంపై క్లారిటీ వచ్చినట్లు పొలిటికల్ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయ్.సోదరుడు నాగబాబుని రాష్ట్రంలో కంటే కేంద్రమంత్రిగా చేస్తే పదవుల విషయంలో సమీకరణలు చక్కగా సరిపోతాయని పవన్ భావిస్తున్నారట. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు రాష్ట్రమంత్రి వర్గంలో ఉన్నారన్న విమర్శలకు తావు ఇవ్వకుండా పవన్ ఈ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్లమెంట్‌లో జనసేనకు ఇద్దరు సభ్యుల బలం ఉంది. మచిలీపట్నం నుంచి బాలశౌరి, కాకినాడ నుంచి ఉదయ్ శ్రీనివాస్ ఎంపీగా ఉన్నారు. అయితే ఇప్పుడు నాగబాబు కేంద్రమంత్రి కావాలంటే ఎమ్మెల్సీకి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదు. అలా అయితే 2026 వరకు ఏపీలో రాజ్యసభ సీట్లు ఖాళీ అయ్యే అవకాశం లేదు.ఈలోపే నాగబాబును రాజ్యసభకు పంపాలంటే బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి అవకాశం కల్పించొచ్చు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ అలా ఏమైనా నిర్ణయం తీసుకుంటుందా అనేది వేచి చూడాలి. అయితే గతంలోనే జనసేనకు కేంద్ర సహాయ మంత్రి పదవిని ఆఫర్ చేశారట ప్రధాని మోదీ. అప్పుడు సుముఖత వ్యక్తం చేయని పవన్ ఇప్పుడు తన సోదరుడు నాగబాబును కేంద్ర మంత్రిని చేయాలని డిసైడ్ అయ్యారని అంటున్నారు. అయితే ఇప్పటికే స్టేట్ క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న ఒక బెర్త్ కోసం బీజేపీ పట్టుబడుతోందట. నాగబాబుకు ఇవ్వాలనుకున్న ఆ అమాత్య పదవిని బీజేపీకి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక టీడీపీ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎంపీలో కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు.

# తెలంగాణలో టిడిపి కూటమి?



రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా సాధ్యమేనన్న నగ్నసత్యం అందరికీ తెలిసిందే. నిన్న, మొన్నటి వరకూ కారాలు, మిరియాలు నూరి పోసుకున్న వారు తెల్లారే సరికి ఒక్కటై ప్రజలకు షాక్ ఇవ్వడం పరిపాటే. శతృపక్షాలు మిత్రపక్షాలుగా మారిపోవడం, ఘాటైన పదజాలంతో కత్తులు దూసుకున్న వారు సైతం చట్టాపట్టాలేసుకోవడం చూస్తూనే ఉన్నాం. అయ్యో అని ముక్కు మీద వేలేసుకోవడం ప్రజలవంతైతే రాజకీయాల్లో ఇది సహజమేనని నేతలు తేలిగ్గా చెప్పేస్తారు. కొన్ని పార్టీలైతే కలిసి పోటీ చేయడం, కొన్నాళ్ళకు విడిపోవడం ఎన్నికల సమయంలో మళ్లీ కలిసి పోటీ చేయడం జరుగుతూనే ఉంది. కలిసి పోటీ చేసి పెద్ద తప్పే చేశాం అని పైకి చెప్పిన వారే మళ్లీ ఎన్నికల నాటికి ఒక్కటి కావడం చూస్తూనే ఉన్నాం. అలాంటి కోవకు చెందిన పార్టీలే బిజెపి.. టిడిపి. ఎన్.టి. రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలూ కలవడం, విడిపోవడం జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో టిడిపి,బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి అధికారంలో ఉన్నాయి. తాజాగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ రెండు కళ్ళ సిద్ధాంతం గురించి మాట్లాడుతున్నారు. తనకు రెండు కళ్ళూ సమానమేనంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. తెలంగాణలోనూ కూటమి దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయా? అనే సందేహాలూ రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కలిసి పోటీ చేసినట్లు తెలంగాణలోనూ కలిసి పోటీ చేసేందుకు ఏ మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్న అంశమూ చర్చనీయాంశమే. ఆంధ్రలో పని చేసిన మూడు పార్టీల యుగళ గీతం తెలంగాణలోనూ పని చేస్తుందా? మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేస్తే అధికార కాంగ్రెస్‌ను, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్‌ను ఢీ కొట్టడం సాధ్యం కాదు.అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు ఇంకా సుమారు మూడేళ్ళ సమయం ఉంది కాబట్టి ఇప్పటి నుంచే కూటమి కోసం కసరత్తు చేయడం ఎందుకూ? అనుకోవడానికి వీల్లేదు. ఎందుకంటే ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తేనే ఎంత బలంగా ఉన్నాం, ఎక్కడ బలహీనంగా ఉన్నాం, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ? అనే అంచనాకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కాగా, కూటమి ఏర్పాటు దిశగా అడుగులు వేసే విషయంలో బిజెపి నేతల్లో భిన్న స్వరాలు లేకపోలేదు. ఆ ఆలోచన చేయాల్సిన అవసరం లేదని, సొంతంగా పోటీ చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయం పలువురు సీనియర్లలో ఉంది. వారికి ఆ అభిప్రాయం ఉండడానికి కారణం ఉంది.గతంలోనూ అంటే 1999 సంవత్సరం ఎన్నికల్లో బిజెపికి దేశ వ్యాప్తంగా కార్గిల్ యుద్ధంతో ప్రభంజనంలా గాలి వీచినా దానిని బిజెపి వాడుకోలేకపోయింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఇదే మంచి సమయమని భావించి బిజెపి 'ఢిల్లీ పెద్ద'లతో మంతనాలు జరిపి మిత్రపక్షంగా మారి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఆ ఎన్నికల్లో బిజెపికి పొత్తులో భాగంగా 25 సీట్లు ఇస్తే ఆ పార్టీ 12 సీట్లలో అభ్యర్థులను గెలిపించుకున్నది. ఇప్పుడు తెలంగాణలో బలపడుతున్న సమయంలో మళ్లీ పొత్తు అనో, కూటమిగా జత కడితే బలపడకపోగా బలహీనపడతామేమోనన్న భయం ఒకవైపు, దీంతో కాంగ్రెస్ లేదా టిఆర్ఎస్‌కు మేలు జరుగుతుందేమోనన్న అనుమానం మరోవైపు నేతలను కలవరపరుస్తున్నది.ఆ భయానికి, కలవరానికి అర్థం ఉంది. టిడిపితో జత కడితే ఆంధ్ర నాయకత్వం ఉన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడినట్లు అవతలి పార్టీలు , ముఖ్యంగా బిఆర్ఎస్ నేతలు 'తెలంగాణపై ఆంధ్ర పెద్దల పెత్తనం' అంటూ సెంటిమెంట్ లేవదీసే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది అన్నది వారి అంతర్మథనం. ఒకవేళ కలిసి పోటీ చేయకుండా విడివిడిగా పోటీ చేస్తే మూడు పార్టీలూ నష్టపోతాయన్నది మరో లెక్క. ఇదంతా చర్చ, తర్జనభర్జన ఎందుకూ? స్థానిక సంస్థల ఎన్నికలనే సెమి ఫైనల్స్‌గా భావించి కూటమిగా ఏర్పడి పోటీ చేస్తే ఫలితాలను బట్టి ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నాటికి ఆలోచన చేయవచ్చన్న భావన ఉంది. కూటమిగా ఏర్పడితే నష్టం అని, ఒంటరిగా పోటీ చేసి ఎనిమిది లోక్‌సభ, ఎనిమిది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్నామన్న ధీమా బిజెపి కొంత మందికి ఉన్నా, అధికారాన్ని కైవసం చేసుకోవడానికి ఈ శక్తి సరిపోదన్న భావన లేకపోలేదు. అసలే బిసిల అంశం ప్రధానంగా ముందున్నది.ఈ సమయంలో బిజెపికి రథసారధిగా బ్రాహ్మణుడైన రామచందర్ రావుకు అప్పగించింది.పొత్తుల విషయంలో బిజెపి జాతీయ నాయకత్వం జోక్యం చేసుకోదని, రాష్ట్రాల్లోని పరిస్థితులకు అనుగుణంగా పొత్తు కుదుర్చుకోవాలన్నది వారి అభిమతం. మహారాష్ట్రలో బిజెపిశివసేన మధ్య పొత్తు ఉన్నా, తెలంగాణలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు లేదు, పైగా శివసేన ఉనికి, ప్రాబల్యం ఏమీ లేదు. ఇక పొత్తుల విషయానికి వస్తే బిజెపి రాష్ట్ర నాయకత్వం చేతుల్లో ఏమీ ఉండదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తలచుకుంటే ఏకంగా బిజెపి అగ్రనాయకత్వంతో చర్చించి ఒప్పించడం పెద్ద విషయమేమీ కాదు. ఒంటరిగా పోటీ చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకత్వం కోరుకున్నా, అధిష్టానం ఆదేశం శిరోధార్యం. చంద్ర`బాబు నాయుడు-తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిల మధ్య గురు శిష్యుల బంధం కాబట్టి చంద్రబాబు అంత పెద్ద నిర్ణయం తీసుకుంటారా? అనేది వేచి చూద్దాం.

### మాజీమంత్రి శైలజానాథ్ విమర్శలు

అమరావతి,చంద్రబాబే నిజమైన రాయలసీమ ద్రోహి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి శైలజానాథ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హంద్రీనీవా ప్రాజెక్టుపై చంద్రబాబు ఉపన్యాసం హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. 1996, 99 ఎన్నికల సమయంలో హంద్రీనీవా ప్రాజెక్టుకు రెండు సార్లు శంకుస్థాపన చేసిన చరిత్ర చంద్రబాబుదే.. 40 టీఎంసీల హంద్రీనీవా ప్రాజెక్టును ఐదు టీఎంసీలకు కుదించిన ఘనుడు కూడా చంద్రబాబే..

# హీటెక్కిన ఓల్డ్ సిటీ.. మాధవీలత వర్సెస్ రాజాసింగ్

హైదరాబాద్,బీజేపీ నుంచి గోషామహల్ ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచారు రాజాసింగ్. 2018 ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఆయనే. మొన్నటి ఎన్నికల్లో సైతం గ్రేటర్ పరిధిలో రాజాసింగ్ ఒక్కరే ఎమ్మెల్యేగా గెలిచారు. అలాంటి కరుడు గట్టిన హిందుత్వవాదిని బీజేపీ అధిష్టానం దూరం పెట్టింది. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన బీజేపీ పెద్దలు ఆయన ఎపిసోడ్‌పై మాట్లాడవద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది. అయినా తాజాగా రాజాసింగ్‌పై అదే పార్టీ నేత మాధవీలతతీవ్ర విమర్శలు చేశారు. అదే ఇప్పుడు రాష్ట్ర నేతల ఆగ్రహానికి కారణమవుతోంది. అసలు మాధవీలత లెక్కలేంటి?

### రాజాసింగ్‌పై తీవ్ర విమర్శలు చేసిన మాధవీలత

ఇటీవల బీజేపీకి గుడ్‌బై చెప్పిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై అదే పార్టీ బీజేపీకి చెందిన నేత మాధవీలత తీవ్ర విమర్శలు చేశారు. రాజాసింగ్ కి బీజేపీ మద్దతు లేకుండా ఎమ్మెల్యే ఛాన్స్ వచ్చిందా? అని ఆమె ఘాటుగా ప్రశ్నించారు. కార్పొరేటర్ స్థాయిలో ఉన్న రాజాను ఎమ్మెల్యేగా చేసింది బీజేపీనే అని స్పష్టం చేశారు. రాజాసింగ్ బీజేపీ గురించి విమర్శలు చేయడం సరికాదని మాధవీలత పేర్కొన్నారు. పార్టీలో ఎదిగిన నాయకుడిగా ఆయనకు నైతిక బాధ్యత ఉందన్నారు. ఇతర మతాల వారిపై వ్యాఖ్యలు చేయడమే హిందుత్వమా? అని రాజాసింగ్‌పై ఆమె మండిపడ్డారు.

### ఎంపీగా పోటీ చేసినప్పుడు రాజాసింగ్ సహకరించలేదని ఆరోపణలు

తాను హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నప్పుడు రాజాసింగ్ తనకు సహకరించలేదని మాధవీలత ఆరోపించారు. తన గురించి మగాళ్లే దొరకలేదా? అంటూ హేళనగా మాట్లాడారన్నారు. ఇది రాజకీయ నైతికతకు విరుద్ధమని, మహిళలను చిన్నచూపు చూపు చూడటం సరైందికాదని ఫైర్ అయ్యారు. గోషామహల్ నియోజకవర్గంలో తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు రాజాసింగ్ కంటే తానే ఎక్కువ ఓట్లు సాధించినట్లు మాధవీలత చెప్పుకొచ్చారు. దాని ఆధారంగా తన ప్రజాదరణను నిరూపించుకున్నానని, పార్టీకి తాను బలమైన నేతనని, వెనకబడిన నాయకురాలు కాదని చెప్పుకొచ్చారు.

### గోషామహల్‌లో తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయంటున్న మాధవీలత

గోషామహల్ నియోజకవర్గానికి తానే బెటర్ అభ్యర్థినని హైకమాండ్ భావిస్తోందని మాధవీలత ధీమా వ్యక్తం చేశారు. రాజాసింగ్ తన ఎమ్మెల్యే పదవిని వదులుకుంటే గోషామహల్‌కు ఉపఎన్నిక అనివార్యమవుతోంది. అలాగే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దాంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఆ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ ఎదురుచూస్తోంది. మాధవీల జూబ్లీ హిల్స్‌పై కన్నేసినట్టు కనిపిస్తున్నారు. అందుకే గోషామహల్, జూబ్లీహిల్స్ ఎక్కడైనా పోటీకి సిద్ధమని కాన్ఫిడెన్స్ ప్రదర్శిస్తున్నారు.

### అసదుద్దీన్ చేతిలో ఓటమి పాలైన మాధవీలత

2024 సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత బరిలో నిలవగా, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ చేతిలో మాధవీలత ఓటమి పాలయ్యారు. ఆ క్రమంలో మాధవీలత చట్టసభల్లో అడుగుపెట్టాలన్న తాపత్రయంతో రాజాసింగ్‌ను టార్గెట్ చేస్తూ హైకమాండ్ గుడ్ లుక్స్‌లో పడటానికి తాపత్రయపడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే మాధవీలత తాజా దూకుడు ఆమెకే బూమరాంగ్ అవుతున్నట్లు కనిపిస్తోంది.

### చల్లారిన మంటలను తిరిగి రాజేస్తున్నారని మండిపాటు

మాధవీలత తీరుపై తెలంగాణ బీజేపీ నేతలు గుర్రుగా ఉన్నారంట. రాజసింగ్ రాజీనామాపై మాధవీలత చేస్తున్న రచ్చతో.. చల్లారిన మంటలపై మళ్ళీ నిప్పులు



పోయడానికి చూస్తున్నారని మండిపడుతున్నారు. రాజాసింగ్ ఏపిసోడ్‌లో ఎవరూ నోరు జారొద్దని పార్టీ ఇప్పటికే పార్టీ వార్నింగ్ ఇచ్చింది. కానీ పార్టీ నిర్ణయాన్ని కాదని కామెంట్స్ చేయడం ఏంటని మాధవీలత తీరుపై నేతలు మండిపడుతున్నారు. రాజసింగ్ పై అనవసర కామెంట్స్ చేస్తున్న మాధవీ లతపై రాష్ట్ర నేతల సీరియస్ గా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. పార్టీ లైన్ దాటితే రాజసింగ్ కి పట్టిన గతే మాధవీలత కు పడుతుందనే హెచ్చరికలు అధిష్టానం నుంచి వచ్చినట్టు ఆ పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

### మాధవీలత కామెంట్స్‌పై సీనియస్‌గా ఉన్న రాష్ట్ర నేతలు

రాజాసింగ్ వర్సెస్ మాధవీలత వివాదం రాష్ట్ర బీజేపీని కుదిపేస్తోంది. అయినా రాజాసింగ్ అంశంలో బడా నేతలే సైలెంట్ మూడ్ లో ఉంటే మాధవీలతకు మాత్రం విమర్శలు చేసేంత అవసరం ఏమొచ్చిందనే ప్రశ్న పార్టీ నేతల్లో వస్తుందట. రాజసింగ్ పై విమర్శలు చేస్తే ఇంకాస్త ఫేమస్ అవుతానని అనుకున్నారేమో కానీ%్గ% ఆమె తన వ్యాఖ్యలతో పార్టీలో పాత, కొత్త నేతల పంచాయితీ కుంపటి మళ్లీ రాజేసారనే చర్చ బీజేపీలో జరుగుతుంది.. రాజాసింగ్ ఔట్ తో గోషామహల్ అసెంబ్లీ స్థానానికి తనకు లైన్ క్లియర్ అయిందనే భావనలో మాధవీలత ఉన్నట్లు కనిపిస్తోందంటున్నారు.

### పార్టీ ఆఫీసులో కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాధవీలత

ఎప్పుడో పార్లమెంట్ ఎన్నికల సమయంలో యాక్టివ్ గా ఉన్న మాధవీలత, తిరిగి రాజాసింగ్‌ను టార్గెట్ చేసి మళ్లీ తెరపైకి వచ్చారు. మధ్యలో ఒకట్రెండు కార్యక్రమాలకు అలా వచ్చి.. ఇలా వెళ్లిపోయారు. పార్టీలో కూడా ఆమెకు పెద్దగా ఏ పదవి లేదు. ఇప్పటి వరకూ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగే కార్యక్రమాల్లోను కనిపించలేదు. కానీ రాజాసింగ్ రాజీనామాతో ఆయన రాజకీయ అడుగులు సందిగ్ధంలో పడ్డాయి. దీంతో తెలంగాణ పాలిటిక్స్ లో రాజాసింగ్ ఉంటారో..? లేదో కూడా తెలియని సందిగ్ధం నెలకొంది. దీన్నే మాధవీలత అడ్వాంటేజీగా తీసుకున్నారని.. %ఎ%అందులో భాగంగానే గోషామహల్ అసెంబ్లీ స్థానంపై కన్నేసినట్లు రాజాసింగ్ వర్గీయులు, పార్టీ క్యాడర్ అంటున్నారు.

### రాజా ఎపిసోడ్‌లో వేలుపెట్టి కొత్త కుంపటి రాజేశారని ఆగ్రహం

కరుడుగట్టిన హిందుత్వవాది అయిన రాజాసింగ్ పై విమర్శలు చేయడంతో రాజాసింగ్ అనుచరులు, గోషామహల్ కార్యకర్తలు మాధవీలతపై గుర్రుగా ఉన్నట్టుగా తెలుస్తోంది. రాజాసింగ్ ను ఎదురుకునేంత ధైర్యం మాధవీలతకే కాదు ఎవరికి లేదని తేల్చి చెబుతున్నారు రాజాసింగ్ వర్గీయులు.ఆమె చేసిన విమర్శలను సోషల్ మీడియా వేదికగా తిప్పికొడుతున్నారు. రాజసింగ్ ఏపిసోడ్ లో వేలు పెట్టి కొత్త కుంపటికి తెర లేపిన మాధవీలతపై రాష్ట్ర నాయకత్వం డిల్లీ పెద్దలకు ఫిర్యాదు కూడా చేసినట్టుగా తెలుస్తోంది. మరి రాజసింగ్ పై నోరు పారేసుకున్న మాధవిలతపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది చూడాలి.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

హనుమకొండ,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్దిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహౌస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

న్యూఢిల్లీ,అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# ఫండ్స్ షార్టేజ్ !

హైదరాబాద్,రాజకీయం అంటే డబ్బుతోనే ఉంటుంది అడుగు తీసి అడుగు పెట్టాలీ అంటే డబ్బులు ఉండాలి. అపుడే కథ నడుస్తుంది. రాజకీయం ఏ మాత్రం అయినా పండుతుంది. మీడియాలో కనిపించాలన్నా జనం నోళ్ళలో నానాలన్నా తమ వెంట ఉండే ఆ నలుగురునీ తిప్పుకోవాలన్నా అంతా డబ్బుతో ముడిపడే ఉంటుంది. మరి అన్న చాటు చెల్లెళ్ళుగా ఉంటూ రాజకీయం అనే వట వృక్షంలో ఏ కొమ్మకో రెమ్మకో అల్లుకుని చల్లగా సాగిపోయే ఇద్దరు చెల్లెమ్మలకు ఇపుడు ఎండలో పడినట్లుగా పరిస్థితి మారింది.ఇపుడు వారు తమను తాము రుజువు చేసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. సరే ఇది బాగానే ఉంది, ఆ మాత్రం పట్టుదల ఉండాలి, ఎదగాలని కోరిక కూడా ఉండాలి. కానీ రాజకీయాల్లో కొనసాగాలన్నా ఏమి చేయాలన్నా కూడా డబ్బు అతి ముఖ్యం కదా. అందుకే నిధుల కొరత ఆ ఇద్దరు చెల్లెమ్మలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది అని అంటున్నారు.ఆ ఇద్దరూ ఘనమైన రాజకీయ వారసత్వం అందిపుచ్చుకున్న వారే. తండ్రులు దిగ్గజ నేతలు అన్నలు కూడా రాజకీయ వీరులే. కానీ ఆ ఇంట పూచిన చెల్లెమ్మలకు మాత్రం రాజకీయ వారసత్వం మీద మోజు ఉన్నా అది అంత సులువుగా దఖలు పడడం లేదు. అంది పుచ్చుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా కలసిరావడం లేదు. చిటారు కొమ్మన ఉన్న మిఠాయి పొట్లాం చేతికి అందేదెపుడు అన్నదే చెల్లెళ్ళ ఆలోచన.ఇక వైఎస్సార్ తనయగా జగన్న విడిచిన బాణంగా జనాలకు పరిచయం అయిన షర్మిల తీరు చూసినా కేసీఆర్ ముద్దుల కుమార్తెగా కేటీయార్ కి చెల్లెమ్మగా అయిన కవిత వైఖరి చూసినా రాజకీయం అనేది వారికి ఏ విధంగానూ సులభంగా కనిపించడంలేదు అని అంటున్నారు. రాజకీయం చేయాలంటే చాలా ఉండాలి మరి అంటున్నారు. ముఖ్యంగా ఫండ్స్ అవసరం అని చెబుతున్నారు.ముందుగా షర్మిల ముచ్చటనే తీసుకుంటే జగనన్న చేతిలో దెబ్బ తిన్న చెల్లెమ్మగా ఉన్న షర్మిలకు జగన్ తో కయ్యం వల్ల పెద్ద ఎత్తున వచ్చే ఆస్తిని పోగొట్టుకుంది అని అంటున్నారు. తన ఆస్తి తనకు కావాలని అన్నతోనే ఆమె యుద్ధం చేస్తున్న నేపథ్యం ఉంది.

# రాజీనామా చేయ్యమంటే చేస్తా.. ఎమ్మెల్యే రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్!



హైదరాబాద్,గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి తాను అస్సలు వెళ్లను తెల పారు.తాను ఏ పార్టీలో చేరను అని స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను అని, ఎమ్మెల్యే పదవికీ బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను అని చెప్పారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. ఈరోజు ఉదయం లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరికపై క్లారిటీ ఇచ్చారు.సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. తెలుగు ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ%% 'అమ్మవారి దర్శనం అనంతరం ఓ మంత్రితో మాట్లాడా. మోడల్ గోశాల కట్టడానికి నా సహకారం కావాలని కోరారు.

ఏ పార్టీలో ఉన్నా అందరి లక్ష్యం ఒకటే, ప్రజలకు మంచి చేయడం. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని వైభవంగా కడతామని గత ప్రభుత్వాలు రాజకీయం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అమ్మవారి గుడిని వైభవంగా కట్టాలని కోరుతున్నా. తాగి ఆడే బోనాలని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోనాల సంస్కృతి నాశనం చేయడానికి చాలా కాలంగా కుట్ర జరుగుతోంది' అని అన్నారు.అలానే తన పార్టీ మార్పుపై కూడా ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. 'నేను ఏ పార్టీలోకి వెళ్లను. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను. ఎమ్మెల్యే పదవికీ నన్ను బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను. గోషామహల్ అంటే భారతీయ జనతా పార్టీ అడ్డా. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎవరు పోటీ చేసినా నాకు ఎలాంటి బాధ లేదు' అని రాజాసింగ్ స్పష్టం చేశారు. కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న రాజా సింగ్.. జూన్ 30న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# నాకు పార్టీ కన్నా దేశం ముఖ్యం.. కాంగ్రెస్‌కు థరూర్ షాక్..

తిరువనంతపురం: తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ నేత శశిథరూర్ వ్యవహారం ఆ పార్టీలో సంచలనంగా మారుతోంది. క్రమక్రమంగా పార్టీకి థరూర్‌కి మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది.తాజాగా, ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చాయి. శనివారం ఆయన మాట్లాడుతూ.. జాతీయ భద్రత దృష్ట్యా రాజకీయ పార్టీలు ఒకదానితో ఒకటి సహకరించుకోవాలని అన్నారు. 'శాంతి, సామరస్యం, జాతీయ అభివృద్ధి' అనే అంశంపై కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీల కన్నా దేశం ముఖ్యమని చెప్పారు. ఎవరికైనా దేశం ముందు ఉంటుందని, పార్టీలు కేవలం దేశాన్ని నిర్మించే సాధనాలు మాత్రమే అని చెప్పారు."ముందుగా మీ విధేయత ఏమిటి..? నా దృష్టిలో దేశం ముందు వస్తుంది. పార్టీలు దేశాన్ని మెరుగుపరిచే సాధనం. కాబట్టి నా దృష్టిలో ఏ పార్టీకి చెందిన వారైనా దేశానికి మొదటి ప్రాధాన్యత. " అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ రక్షణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ప్రభుత్వానికి శశిథరూర్ మద్దతు పలకడంపై కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ విమర్శలను కూడా ఆయన ప్రస్తావించారు."నేను తీసుకున్న వైఖరి మన సాయుధ దళాలు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం. ఇటీవల మన దేశంలో, మన సరిహద్దుల్లో



జరిగిన దాని కారణంగా చాలా మంది నన్ను తీవ్రంగా విమర్శించారు. కానీ నేను నా వైఖరిలో నిలబడతాను, ఎందుకంటే ఇది దేశానికి సరైన విషయం అని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. జాతీయ భద్రత దృష్ట్యా కొన్నిసార్లు ఇతర పార్టీలకు సహకరించాలి, అయితే కొన్నిసార్లు పార్టీలు దీనిని నమ్మకద్రోహంగా భావిస్తాయని, అది పెద్ద సమస్య అవుతుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో తప్పనిసరిగా పోటీ ఉంటుందని, కానీ క్లిష్ట సమయాల్లో కలిసి పనిచేయడానికి అవి అడ్డురాకూడదని చెప్పారు.

# జైలుకెళ్తానని తెలిసే.. జగన్ పకడ్బందీ వ్యూహం!

అమరావతి,ఇటీవల కాలంలో రకరకాల కారణాలతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్తృతంగా జనంలోకి వెళ్లారు. రానున్న రోజుల్లో అవసరమైతే ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా కరేడు గ్రామానికి కూడా వస్తానని, అక్కడి ప్రజలకు జగన్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తనను అరెస్ట్ చేస్తారనే ఉద్దేశంతోనే, ఆ లోపు వీలైనంత ఎక్కువగా జనంలోకి వెళ్లాలనే ముందస్తు వ్యూహం ప్రకారమే అన్నీ జరుగుతున్నట్టు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.ఎలాగైనా వైఎస్ జగన్‌ను జైలుకు పంపాలని ముఖ్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పట్టుదలతో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే వైఎస్ జగన్ టార్గెట్‌గా లిక్కర్ కేసు దర్యాప్తు సిట్ చేస్తోందని వైసీపీ నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలో జనంలోకి వెళ్లడం ద్వారా, తనను అరెస్ట్ చేసినా సానుభూతి పొందే ఎత్తుగడతో జగన్ పావులు కదిపారని తెలుస్తోంది.పొదిలి, పల్నాడు, గుంటూరు, అలాగే బంగారుపాళెం ఇలా పలు ప్రాంతాలకు రైతాంగ సమస్యలతో పాటు పార్టీ కార్యకర్త స్వగ్రామానికి జగన్ వెళ్లారు. ప్రతి పర్యటనలోనూ జనం వెల్లువెత్తారు. దీంతో కూటమిలో ఆందోళన మొదలైంది. రాజకీయ భయంతో జగన్ పర్యటనల్ని అడ్డుకోవాలని చంద్రబాబు సర్కార్ పోలీసుల్ని అడ్డు పెట్టుకుని ప్రయత్నించే కొద్ది, ఆయనకు ఆదరణ మరింత పెరిగింది.ప్రతి పర్యటనతోనూ జగన్‌లో అధికారంలో నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడ్డాయి. అందుకే అధికారం తమదే అని ఆయన ధీమాగా చెబుతున్నారు. తాము అధికారంలోకి వస్తే అంటూ, జగన్ పదేపదే చంద్రబాబు, ఆయన అనుచరుల్ని హెచ్చరిస్తున్నారు. ఇవన్నీ కూడా తనను జైలుకు పంపినా, వైసీపీ శ్రేణుల్లో ఏ మాత్రం నిరాశ, నిస్పృహలను కలిగించకూడదనే వ్యూహంలో భాగంగా జగన్ చేసినట్టు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.అందుకే తాను



తాడేపల్లిలోనే ఉన్నానని, లిక్కర్ కేసులో అరెస్ట్ చేసుకోవచ్చని ఏ మాత్రం భయం లేకుండా జగన్ మాట్లాడాన్ని చూశాం. లిక్కర్ కేసులో సిట్ విచారణ కీలక దశకు చేరింది. వైసీపీలో కీలక నాయకుడు, జగన్‌కు అత్యంత సన్నిహితుడైన మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. ఇక జగనే మిగిలారు. జగన్‌ను కూడా త్వరలో అరెస్ట్ చేయనున్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.ఇప్పుడు జగన్‌ను అరెస్ట్ చేస్తే , వైసీపీ ఏమవుతుందో అనే భయం ఆ పార్టీ శ్రేణుల్లో ఇసుమంతైనా కనిపించడం లేదు. రేపు అధికారంలోకి తాము వస్తే, మీ పరిస్థితి ఏంటో అని వైసీపీ నేతలు హెచ్చరించడాన్ని గమనించొచ్చు. ఇదంతా జగన్‌కు వెల్లువెత్తిన జనం ఇచ్చిన భరోసానే. జగనే జనంలోకి వెళ్లకుండా వుంటే, ప్రజల నాడిని పసిగట్టలేక, నైతికంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిస్పృహకు గురయ్యే వారు. కానీ జగన్ తెలివిగా నడుచుకోవడంతో వైసీపీలో జోష్ నింపగలిగారు.

# ముఖం చాటేస్తున్న ముఖ్యమంత్రి?



హైదరాబాద్, ఇది ఇందిరమ్మ పాలన.. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టాం.. పాలనను ప్రజల చెంతకు తెచ్చాం.. సచివాలయంలోకి వచ్చేందుకు ప్రజలకు అవకాశం కల్పించాం.. ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన క్యాబినెట్ సహచరులు నిత్యం వల్లించే వచనాలు! కానీ.. వాస్తవ స్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నది. దానికి కారణాలు కూడా స్పష్టంగానే ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికే ఖజానా ఖాళీగా ఉన్నది. ఆ పరిస్థితిని కాంగ్రెస్ ముందుగా ఊహించలేదని భావించడానికీ లేదు. అయినా.. ఇబ్బడిముబ్బడిగా హామీలు గుప్పించేశారు. అన్నీ డబ్బులతో కూడుకున్నవే కావడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితే కీలకంగా మారింది. రానురాను అది తలకు మించిన భారంగా పరిణమించింది. హామీలు ఇచ్చినా వాటిని అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రే స్వయంగా చెబుతూ చేతులెత్తేశారు. ఎక్కడా అప్పు పుట్టడం లేదని చెప్పేశారు. మరి అప్పులు తేకుండా, రాష్ట్ర సొంత ఆర్థిక రాబడులు పెరగకుండా పాలన ఎలా సాగుతుంది? ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి సచివాలయానికి రాకుండా ముఖం చాటేస్తున్నారా? అన్న సందేహాలను రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. సీఎం మాత్రమే కాదు.. అధికారులు కూడా ప్రజలను నేరుగా కలిసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారన్న వాదనలు బలపడుతున్నాయి. బీఆరెస్ అధికారంలో ఉన్న కాలంలో నాటి సీఎం కేసీఆర్ 'సచివాలయానికి రారు.. ప్రజలనే కాదు.. ప్రజాప్రతినిధులను కూడా కలవరు' అనే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. అది కూడా బీఆరెస్ ఓటమిలో కీలక పాత్ర పోషించింది. నాడు గడీ ముఖ్యమంత్రి అన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఇంటికి లేదంటే తన ఇంటికి సమీపంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు పరిమితమవుతున్నారే తప్పించి.. సచివాలయానికి మాత్రం రావడంలేదు. దీంతో నాటి సీఎంకు, నేటి సీఎంకూ తేడా ఏమీ లేదని తేలిపోయిందని ఒక సీనియర్ జర్నలిస్టు అభిప్రాయపడ్డారు.

### క్యాబినెట్ సమావేశాలకే!

సీఎంగా బాధ్యతలు తీసుకున్న తరువాత కొంత కాలం క్రమం తప్పకుండా సచివాలయానికి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ఆ తర్వాత రావటం తగ్గించేశారు. మంత్రివర్గ సమావేశాలు లేదా ఏదైనా పథకం ప్రారంభోత్సవాలకు మాత్రం మొక్కుబడిగా హాజరవుతున్నారు. దీంతో మొదట్లో ఈ సీఎం కు కూడా ఏమైనా వాస్తు భయాలు ఉన్నయాలు ఉన్నాయా? అందుకే రావడం లేదా? అన్న చర్చ జరిగింది. సచివాలయానికి వాస్తు పేరిట మార్పులు జరిగిన తర్వాత కూడా సీఎం ఎందుకు రావడం లేదన్న ప్రశ్న ఎదురవుతున్నది. సీఎం క్రమం తప్పకుండా సచివాలయానికి వస్తే వివిధ సమస్యలపై వచ్చే ప్రజలను.. తమ నియోజకవర్గాలకు చెందిన సమస్యలు, అభివృద్ధి పనుల నిధుల కోసం వచ్చే ప్రజాప్రతినిధులను కలవాల్సి వస్తుందని, వారికి సమాధానం చెప్పలేకే మొఖం చాటేస్తున్నారన్నచర్చ రాజకీయ వర్గాలలో వినవస్తున్నది. సీఎం రాకపోగా.. సీఎంవో అధికారులు సైతం ప్రజలను సీఎం కార్యాలయం ఉన్న ఆరో అంతస్తుకు రానీయడం లేదని తెలుస్తున్నది. ఇక్కడ భారీ స్థాయిలో పోలీస్ పహారా ఉంటున్నది. ఏ ఒక్కరినీ వారు ఆరో అంతస్తులోకి ప్రవేశించడానికి అంగీకరించడం లేదు. అపాయింట్‌మెంట్ ఉంటే తప్ప సీఎంవో అధికారులను కలవలేని పరిస్థితి ఉందని వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు చెబుతున్నారు. సీఎం నివాసం దగ్గర కూడా దేశ సరిహద్దు సమీపంలో ఉండే తరహాలో పోలీస్ అవుట్ పోస్టులు ఉంటున్నాయి. దీంతో సాధారణ ప్రజలు ముఖ్యమంత్రిని ఆయన నివాసం వద్ద కలిసేందుకు కూడా వీలు లేకుండా పోతున్నది. ఇక ముఖ్యమంత్రి తరచూ వెళ్లే కార్యాలయం.. పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్. ఇక దీనిలోకి సాధారణ ప్రజల ప్రవేశం గురించి మాట్లాడుకునే అవకాశమే లేదని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. 'యథా రాజా తథా ప్రజ.. అన్న తీరులో అధికారులు సైతం ప్రజలను కలిసేందుకు సిద్ధపడటం లేదని సమాచారం. ఆర్థిక శాఖ కార్యాయలం ముందు కూడా అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకున్నారు. పేరుకే విజిటింగ్ అవర్స్ అని చెబుతున్నా.. అవి సక్రమంగా అమలవుతున్న పరిస్థితి కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సీఎం ప్రజలను కలువడన్న అభిప్రాయం సామాన్యుల నోళ్లలో నానితే ప్రభుత్వ ఉనికికే ప్రమాదమని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

### ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న సర్కారు

ప్రభుత్వానికి అదనపు ఆదాయం వచ్చే మార్గాలు కనిపించడం లేదు. భూముల విక్రయాలకు బీఆరెస్ అడ్డుకట్ట వేయడంతో వాటిని విక్రయించలేని స్థితి ఏర్పడింది. మరోవైపు ఎల్ ఆర్ ఎస్, బీపీఎస్‌ల పరిస్థితీ అలాగే ఉంది. రియల్ ఎస్టేట్ రంగం నేల చూపులు చూస్తోంది. ఇలా స్వంత ఆదాయ వనరులు తగ్గిపోతుండటం రాష్ట్ర ప్రభుత్వాన్ని కలవరపెడుతున్నది. ఆదాయ మార్గాల అన్వేషణ కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ కూడా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు కనిపించడం లేదన్న అభిప్రాయం ఆర్థిక రంగ నిపుణుల్లో వ్యక్తమవుతున్నది. ఆదాయం లేక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేకనే సర్కారు సతమతం అవుతున్నదని విశ్లేషకులు చెపుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీని వదిలించుకున్న కేజ్రీవాల్ !



హైదరాబాద్,ఇండియా కూటమి కట్టి ఎన్డీఏను ఓడించాలని చేసిన ప్రయత్నాలు ఎవరికి వారే అన్నట్లుగా మారిపోవడంతో ఆ కూటమిలోని పార్టీలన్నీ ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. రాష్ట్రాల వారీగా పొత్తులు ఉన్న పార్టీలు మాత్రమే ఇప్పుడు జాతీయ స్థాయిలో ఇండీ కూటమి అని చెప్పుకుంటున్నాయి. కానీ అలాంటి ప్రభావం కనిపించడం లేదు. తాజాగా కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తాము ఇండీ కూటమిలో భాగం కాదని ప్రకటించింది. దాంతో ఆ కూటమి మరింత బలహీనపడినట్లయింది.ఆమ్ ఆద్మీ పార్టీ రాకతో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పునాదులు కోల్పోయింది. ఇప్పుడు ఢిల్లీలో ఆ పార్టీ పరిస్థితి ఏపీలో కాంగ్రెస్ లా అయింది. ఆ తర్వాత ఇండీ కూటమిలో చేరారు కేజ్రీవాల్. కానీ కాంగ్రెస్ పార్టీ ఇతర రాష్ట్రాల్లో సీట్లు ఇవ్వడానికి నిరాకరించింది. హర్యానాలో సీట్లు ఇవ్వకపోవడంతో ఒంటరిగా పోటీ చేశారు. అక్కడ కాంగ్రెస్ ఓడిపోయింది. హర్యానాలో పొత్తు వద్దనుకున్నారు కాబట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల్ని కేజ్రీవాల్ వద్దనుకున్నారు. అక్కడా కేజ్రీవాల్ ఓడిపోయారు. ఇక ఏ రాష్ట్రంలోను కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసేది లేదని కేజ్రీవాల్ చెప్పారు.చివరికి కాంగ్రెస్ పార్టీ నీడ నుంచి బయటకు రావాలని నిర్ణయించుకున్నారు. ఇండియా కూటమి కకా వికలం అయింది. పార్లమెంట్ సమావేశాలకు ముందు జరగబోయే ఇండీ కూటమి మీటింగ్?లో పాల్గొనేది లేదని ?ఆప్ ప్రకటించింది. ఇక ఏ విధంగానూ ఇండియా కూటమిలో తాము భాగం కాదని అధికారికంగా ప్రకటించింది. బీజేపీ నుంచి ఇంకా పూర్తి స్థాయిలో దాడులు ఎదుర్కొలేమన్న ఓ కారణం కూడా ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీకి దూరం కావడానికి ఓ కారణం అనుకోవచ్చు.

### భారీగా ఆస్తినష్టం..

విశాఖపట్నం,రామవరంలో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆనందపురం మండలం రామవరం ఐటీసీ గోడౌన్‌లో మంటలు అంటుకున్నాయి. భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు.

# ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు పెద్ద చిక్కే వచ్చిపడిందే!

హైదరాబాద్, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పుడు ఆసక్తికరమైన ఎపిసోడ్ మొదలయ్యింది. ఇప్పటివరకు బాధితుల జాబితాలో ఉన్న వారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాకపోవడంతో వారు సిట్ పిలిచిన వెంటనే వెళ్లి హాజరయ్యారు. ఇప్పుడు వారు ఈ విధంగా స్పందిస్తారో అనేది హాట్ టాపిక్ అయ్యింది. సొంత పార్టీ నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఆ జాబితాలో వ్యక్తులను కూడా క్లైమాక్స్ లో పిలిచే అవకాశాలున్నాయి. అప్పుడు పరిస్థితి వేరేలా ఉండవచ్చని అనుకుంటున్నారు.

### ఆర్ ఎస్ ప్రవీకుమార్ ఐపీఎస్ కు సిట్ పిలుపు

కానీ ప్రస్తుతం తాజాగా బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ను వాగ్మూలం ఇచ్చేందుకు సిట్ అధికారులు పిలిచారు. కానీ అందుకు ఆయన ససేమిరా అంటున్నారు. ఒక పోలీస్ ఉన్నతాధికారిగా పనిచేసిన అనుభవం ఉన్న ప్రవీణ్ కుమార్ తాను సిట్ విచారణకు హాజరు కానని తెలపడం వెనుక కారణాలు ఏమై ఉంటాయని చర్చించుకుంటున్నారు.బీఎస్పీ చీఫ్ గా ఉన్న సమయంలో కేసీఆర్ పై ఒంటికాలు మీద లేచి విమర్శలు గుప్పించిన ఆయన ఒక సమయంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేస్తున్నట్లు ఆరోపించారు.ట్యాపింగ్ బాధితుల జాబితాలో ప్రవీణ్ కుమార్ తో పాటు ఇంకా బిఆర్ఎస్ లో పెద్ద తలకాయల పేర్లు బయటికి రావచ్చని, వారిని కూడా విచారణకు పిలిచినప్పుడు పరిస్థితి వేరే ఉంటుందని అంటున్నారు. అయితే ఇప్పుడు ఆయన పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక పిల్లలా తయారైంది. కరవమంటే కప్పకు, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా తన ఫోన్ ట్యాప్ అయిందని మింగలేక, కక్కలేనీ పరిస్థితిలో ఉన్నారు.అయితే ఇలా విచారణకు హాజరు కావాళ వద్ద అనే మీమాంస లో పడి తిరిగి విచారణకు హాజరైన తరువాత ఎంత ఘోరంగా ట్యాప్ చేశారో వివరిస్తూ తన కుటుంబ సభ్యులతో మాట్లాడుకున్న మాటలు కూడా విన్నారని పలు ఇంటర్వ్యూలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ అధికారిగా మంచి పేరు తెచ్చుకున్నారు. గురుకులాల్లో ఒక మార్పుకు ఆయన శ్రీకారం చుట్టారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎంతోమంది విద్యార్థులు అనితర సాధ్యమైన విజయాలు సాధించారు. వారిలో టాలెంట్ ను బయటికి తీసేందుకు ఆయన కొత్త విధానాలను రూపకల్పన చేశారు. స్వేరో ను స్థాపించి ఎందోమందికి మార్గదర్శి అయ్యారు. అనంతరం వీఆర్ఎస్ తీసుకుని రాజకీయ రంగంలో అడుగుపెట్టారు. బీఎస్పీ లో చేరి ప్రధాన భూమిక నిర్వర్తించిన ఆయన రాజకీయం మరో మలుపు



తిరిగింది. బీఆర్ఎస్ లో చేరి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు తన ఫోన్ ట్యాప్ అయిందని చెప్పుకోలేని స్థితిలోకి వెళ్లారు. విచారణ లో ఏ విషయాలు బయటపడవచ్చని, ఆ తరువాత ఆయన ఏ సంచలన నిర్ణయం తీసుకుంటారనే విషయమై కూడా పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక ఫోన్ ట్యాపింగ్ సినిమా క్లైమాక్స్ కు వచ్చినట్లేనా.. ఇంకా ఏమైనా మిగిలి ఉందా అని చర్చ జరుగుతోంది.

# డీఎంకేను వదిలేసి కాంగ్రెస్ ఎలా వస్తుంది విజయ్ ?

చెన్నై:తమిళనాడు రాజకీయాల్లో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ వ్యూహాలు చర్చనీయాంశం అవుతున్నాయి. అదే సమయంలో రాజకీయాల్లో అనుభవం లేని ఆయన నిర్ణయాలు కూడా గందరగోళానికి కారణం అవుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. డీఎంకే, బీజేపీలతో పొత్తు పెట్టుకునే ప్రశ్నే లేదని విజయ్ ఇటీవల ప్రకటించారు. తమ పార్టీ తరపున తానే సీఎం అభ్యర్థి అని కూడా స్పష్టత ఇచ్చారు.అయితే ఆయన అసలు పూర్తిగా పొత్తులు ఉండవని చెప్పలేదు. డీఎంకే, బీజేపీతో మాత్రమే పొత్తులు ఉండదన్నారు. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకోవాలన్న ఉద్దేశంతోనే కొన్ని ఆప్షన్స్ ఉంచుకున్నారని అంటున్నారు. అందులో మొదటిది అన్నా డీఎంకే. అన్నాడీఎంకే, విజయ్ పార్టీ పొత్తులు పెట్టుకుంటే అదో మంచి కాంబినేషన్ అవుతుందని ప్రశాంత్ కిషోర్ లాంటి వాళ్లు అంచనా వేశారు. కానీ అన్నాడీఎంకే బీజేపీ దగ్గరకు చేరింది. ఇప్పుడు బీజేపీ ఉన్న కూటమిలో విజయ్ చేరలేడు.ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. ఆయన ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశం అవుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. పొత్తుల కోసమే అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమిలో ఉంది. వారి పొత్తులు రాష్ట్ర స్థాయిలో కాదు.. జాతీయ స్థాయిలో చాలా అవసరం. స్టాలిన్ ఇచ్చే గౌరవాన్ని పుచ్చుకుని ఆ పార్టీ కూటమిలో కొనసాగడం తప్ప కాంగ్రెస్ పార్టీకి మరో ఆప్షన్ లేదు. విజయ్ కోసం స్టాలిన్‌ను వదిలి పెట్టేంత సాహసం చేయరు. అలాగే డీఎంకే ఉన్న కూటమిలోకి టీవీకే చేరలేదు. అంటే విజయ్ కాంగ్రెస్ పార్టీతో మాత్రమే పొత్తు పెట్టుకోవడం



సాధ్యం కాదు.తమిళనాడు రాజకీయాల్లో ఒంటరి పోటీ అనేది ఏ మాత్రం సక్సెస్ కాని ఫార్ములా. జయలలిత అయినా చిన్న పార్టీలతో కలిసి కూటమిగా పోటీ చేసేవారు. కరుణానిధి అయినా అంతే. స్టాలిన్ అయినా అంతే. కానీ విజయ్ కు మాత్రం.. తన రాజకీయ విధానాల కారణంగా.. కలసి వస్తాయనుకున్న ఇతర పార్టీలు ఇతర కూటముల్లో ఉండిపోవడం వల్ల ఒంటరిగా ఉండాల్సి వస్తోంది. విజయ్ రాజీ పడితేనే పొత్తులుఉంటాయి. లేకపోతే ఒంటరి పోటీ అనుకోవచ్చు.

## నీలగిరి కొండల్ల అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం

చెన్నై,తమిళనాడులోని నీలగిరి కొండల్లో అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం అయింది. రెండు సాధారణ చిరుతలతో పాటు– నల్ల చిరుత కనిపించింది. వాటితో కలిసి తాపీగా నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. తమిళనాడు రాష్ట్రం నీలగిరి అడవుల్లో ఓ రహదారిపై రెండు చిరుతలతో కలిసి బ్లాక్ పాంథర్ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రహదారిపై దర్జాగా నైట్ వాక్ చేస్తూ వెళ్లాయి. నల్ల చిరుతకు బాడీ గార్డులుగా మరో రెండు సాధారణ చిరుతలు వెళ్లడం కనిపించాయి. ప్రపంచంలో పలు దేశాల్లో మాత్రమే నల్ల చిరుత అరుదుగా దర్శనమిస్తోంది. అంతేకాకుండా సాధారణ చిరుతలు, నల్ల చిరుతల మధ్య తీవ్రమైన వైరం ఉంటు–ంది. అలాంటిది సాధారణ చిరుతలతో కలిసి నల్ల చిరుత కలిసి నడవం వన్యప్రాణుల సంరక్షణ నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by **MEDE SHANTHI KUMAR**, Printed at **SPOORTHI PRINTERS**, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From **SPOORTHI PUBLICATIONS**, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: **MEDE SHANTHI KUMAR.**